క్లుప్తంగా

తెనాలిలో బాలరాముని పూజాక్షితల శోభాయాత్ర



తెనాలిటౌన్: ఈ నెల 22న అయోధ్యలో ప్రారంభం కానున్న భవ్య రామాలయ బాలరాముని పూజాక్షితల శోభాయాత్ర పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించి పాల్గొన్నారు. బోసు రోడ్డులోని కన్యకాపమేశ్వరి దేవస్థానం నుంచి మార్కెట్ సెంటర్లోని రామాలయం వరకు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ తెనాలిలో ఐదు రోజుల పాటు పూజాక్షితలను గడప గడపకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మారుతీ రాము, పరిపూర్ణ ప్రసాద్, మైలా హరికృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దాలి శేషాచలం, దేసు శ్రీనివాసరావు, బూరెల దుర్గాప్రసాద్, పెనుగొండ వెంకటేశ్వరరావు, కాళహస్తి భవానీప్రసాద్, కాళిదాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ సెంటర్‌లో పేదలకు అన్నదానం



తెనాలిటౌన్: రైల్వేస్టేషన్ సెంటర్‌లో శివలింగేశ్వరస్వామి భక్త బృందం సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో బీసీ నాయకులు ఓలేటి శివాజీ తల్లి సాంబ్రాజ్యం జ్ఞాపకార్థం సోమవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సేవా సమితి ద్వారా సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మైనేని రత్నప్రసాద్, సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను, కేతుపల్లి రాంబాబు, సనక శ్రీనివాసరావు, పోతిరెడ్డిపల్లి నాగేశ్వరరావు, టి.చంటి, శివ పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

తెనాలిరూరల్: కోడి పందేల స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. తెనాలి మండలం తేలప్రోలు శివారులో కోడిపందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్‌ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 15 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.16,080, ఏడు బైక్‌లు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. పందెం రాయుళ్లపై కేసులు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

చిల్లర లేదన్నందుకు మహిళపై దాడి

అడ్డువచ్చిన యువకుడిపైనా అద్దంతో దాడి

తాడేపల్లిరూరల్ : చిల్లర లేదన్నందుకు ఓ యువకుడు చిరువ్యాపారం చేసుకునే ఓ మహిళపై దాడికి పాల్పడిన ఘటన సోమవారం నులకపేట పాపాయమ్మ కొట్టు సెంటర్ వద్ద జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం పాపామయ్య కొట్టు సెంటర్‌లో తుమ్మూరి చంద్ర అనే మహిళ చిన్న దుకాణం పెట్టుకుని నివాసముంటోంది. డోలాస్‌నగర్‌కు చెందిన పాత నేరస్తుడు సయ్యద్ అఫ్రోజ్ (పప్పు) సోమవారం కొట్టు దగ్గరకు వచ్చి సిగరెట్లు అడిగి, ఫోన్‌పే ఉందా అని ప్రశ్నించాడు. చంద్ర లేదని సమాధానం చెప్పడంతో రూ.500 నోటు ఇచ్చాడు. అంత పెద్ద మొత్తానికి చిల్లర లేదని ఆమె బదులివ్వడంతో పప్పు ఆమె చేతిలోని సిగరెట్ ప్యాకెట్ లాక్కుని, ఫోన్‌పే లేదు, చిల్లర లేదు అంటే ఊరుకుంటామా అని ఆమెపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. దీంతో రూ.500 నోటు ఇస్తే చిల్లర మార్చుకొస్తానని ఆమె అడగడంతో పప్పు దాడికి పాల్పడ్డాడు. విచక్షణారహితంగా కొట్టాడు. దీనిని గమనించిన స్థానిక యువకుడు ఎస్‌కే మీరావలి అఫ్రోజ్‌ను అడ్డుకున్నాడు. దీంతో అతను మీరావలిపైనా విచక్షణా రహితంగా దాడిచేశాడు. పక్కనే ఉన్న టిఫిన్ బండి అద్దం పగలకొట్టి మీరావలి తలపై కొట్టాడు. అతడికి తీవ్ర గాయమైంది. ఈ ఘటనపై చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దుర్గమ్మ సన్నిధికి కాలినడకన భవానీలు

ఫిరంగిపురం: కర్నూలు జిల్లా నంద్యాల ప్రాంతానికి చెందిన భవానీలు కాలినడకన విజయవాడకు బయలుదేరారు. వేములూరిపాడుకు సోమవారం కాలి నడకన చేరుకున్న భవానీమాలధారులు విశ్రాంతి కోసం కొద్దిసేపు ఆగారు. గతనెల 23న నంద్యాల నుంచి బయలుదేరి కాలినడకన వస్తున్నామని, ఇప్పటికి 350 కిలోమీటర్లు ప్రయాణించామని భవానీ మనోజ్‌కుమార్ తెలిపారు. బుధవారం నాటికి విజయవాడ ఇంద్రకీలాద్రి చేరుకుని కనకదుర్గమ్మ వద్ద మొక్కులు తీర్చుకుంటామన్నారు. వారివెంట భవానీలు రామయ్య, శివకుమార్, వినోద్ ఉన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



చెంచుపేట ఆర్‌సీఎం చర్చిలో దివ్యబలిపూజను నిర్వహిస్తున్న ఫాదర్ స్లీవా



గంగానమ్మపేట ఇవాజలియం చర్చిలో సంఘస్థులకు సన్మానం



రాక్ గాస్పెల్ చర్చిలో ప్రార్థనాశీర్వాదాలు అందిస్తున్న బిషప్ జాన్‌పాల్

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

తెనాలిటౌన్: పట్టణ, రూరల్ గ్రామాల్లోని పలు చర్చిలలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం అర్ధ రాత్రి నుంచి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ బోసురోడ్డులోని టౌన్‌చర్చిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిపారు. ప్యారిస్ పాస్టర్లు రెవరెండ్ డి.ఏసురత్నం, అడిషనల్ పాస్టర్లు రెవరెండ్ డి.సల్మాన్‌రాజు, రెవరెండ్ వై.లెనిన్‌బాబులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సర సందేశాన్ని రెవరెండ్ ఎ.దేవకృప వరకుమార్ అందజేశారు. వాక్యోపదేశం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

- గంగానమ్మపేటలోని రూరల్ ఇవాజలియం ఆఫ్ ఇండియా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దైవ సేవకురాలు మేరీగ్రేస్ థామస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధించిన మార్గంలో ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాల నుంచి క్రీస్తు మార్గాన్ని అనుసరిస్తున్న కుటుంబాలను మేరీగ్రేస్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. నూతన వస్త్రాలు బహుకరించి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ముద్రబోయిన ఎలీషా, తోట శ్రీనివాసరావు, పసి, తదితరులు పర్యవేక్షించారు.



కొలకలూరు ఆర్‌సీఎం చర్చిలో కేక్ కట్‌చేస్తున్న ఫాదర్ థామస్

- చెంచుపేటలోని నిత్యసహాయమాత మందిరం (ఆర్‌సీఎం) చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా దివ్యబలిపూజను జరిపారు. ఫాదర్ స్లీవా వాక్యోపదేశం అందజేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సంఘస్తులు, సిస్టర్స్ పాల్గొన్నారు.
- రూరల్‌మండలం కొలకలూరులోని ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ సాగర్ థామస్ తంబి ప్రత్యేక దివ్య బలిపూజను నిర్వహించారు. చిన్నారులు, మహిళలు ఆలపించిన గీతాలు విశేషంగా అలరించాయి. నూతన సంవత్సరం సందర్భంగా మరియదళం సభ్యులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఫాదర్ థామస్ కట్ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. సంఘస్థులు, పెద్దలు, జూబ్లీ స్కూల్ సిస్టర్, యువకులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.
- నందివెలుగు జాషువానగర్‌లోని ఇమ్మానియేల్ ప్రార్థన గోపురంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. రెవరెండ్ ఎ.భానుప్రసాద్ నూతన సంవత్సర సందేశాన్ని అందజేశారు. సంఘకాపరులు, సేవకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.
- కఠెవరం వార్ఫ్‌రోడ్డులోని గ్రేస్ టెంపుల్‌లో నూతన సంవత్సర వేడుకలను సంఘ కాపరి ఆర్.పాల్‌రాజ్ పర్యవేక్షణలో నిర్వహించారు. కేక్ కట్ చేశారు. రవికుమార్, డేవిడ్‌పాల్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.
- ఇస్లాంపేటలోని యేసయ్య ప్రార్థన కొండ చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా బ్రదర్ ఆనందన్న ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వాక్యోపదేశం చేశారు. కేక్ కట్ చేశారు. సంఘస్థులు పాల్గొన్నారు.

తెనాలిరూరల్: పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ ప్రజలు కొత్త సంవత్సరానికి ఆనందోత్సాహాలతో స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం నుంచి నూతన సంవత్సర వేడుకలతో వాడవాడలా పండుగ వాతావరణం నెలకొంది. క్రైస్తవులు భక్తి ప్రపత్తులతో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. అన్ని చర్చిలలో ఆదివారం రాత్రి వాచ్ నైట్ ఆరాధన నిర్వహించారు. తిరిగి సోమవారం ఉదయం నూతన సంవత్సర ప్రత్యేక ఆరాధన ఏర్పాటు చేశారు. పట్టణంలోని టౌన్ చర్చి, సాల్వేషన్ ఆర్మీ, ఐతానగర్, చినరావూరు లూథరన్, ఆర్‌సీఎం, ఐతానగర్, మల్లెపాడు ఏబీఎం చర్చిలలో ఆయా సంఘ కాపరులు నూతన సంవత్సర వర్తమానాలు అందించారు. మారీసుపేటలోని రాక్ గాస్పెల్ చర్చిలో సంఘకాపరి, తెనాలి యునైటెడ్ పాస్టర్స్ అండ్ గాస్పెల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ పినపాటి జాన్‌పాల్ వాక్యోపదేశం చేశారు. ప్రత్యేక ఆరాధనలో సంఘస్తులకు ప్రార్థనాశీర్వాదాలను అందించారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో..



సబ్‌కలెక్టర్ ప్రఖర్‌జైన్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు

తెనాలి: నూతన సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని సబ్‌కలెక్టర్ ప్రఖర్‌జైన్ ఆకాంక్షించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్లు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సబ్‌కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో వెంకటేశ్వర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలలో ఎంపీపీ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, ప్రజా ప్రతినిధులు

కొల్లిపరలో...

కొల్లిపర: నూతన సంవత్సర వేడుకలు సోమవారం మండలంలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి.విజయలక్ష్మి ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లిపర మండల అభివృద్ధికి ఎప్పుడూ తమ వంతు కృషి చేస్తామని, నూతన సంవత్సరంలో సంతోషంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకట్ డెల్టా న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తొలుత స్థానిక పార్టీ నాయకులు, మహిళలు ఎంపీపీ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మిని సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మర్రెడ్డి మాధవి, కె.శ్రీలత, మంద్రు రాజు, పిల్లి గంగాధర్, వంగా భూషిరెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ భీమవరపు శివకోటిరెడ్డి, దావులూరు సర్పంచ్ అంబటి సంధ్యాదేవి, చంద్రబోస్‌బాబు, బద్దిగం శ్రీనివాసరెడ్డి, మర్రెడ్డి విష్ణువర్ధనరెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, మధు, ఎ.శివారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఈదా యశ్వంత్‌రెడ్డి, చెంచల రామిరెడ్డి, బొమ్ము మోహన్‌రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

2024లో గొప్ప రాజకీయ తీర్పు ఇవ్వనున్న ప్రజలు



పార్టీ నేతల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

- జగన్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధం
- నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: నూతన సంవత్సరం రాష్ట్రంలో గొప్ప చరిత్రాత్మకమైన రాజకీయ తీర్పును ఇవ్వనుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల అవసరాలను తీరుస్తూ సంక్షేమ పథకాలతో వారికి మెరుగైన జీవనం కల్పించేందుకు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో తెనాలి నియోజకవర్గంలో గరిష్టంగా సంక్షేమ లబ్ధిని చేకూర్చినట్టు గుర్తు చేస్తూ గత నాలుగున్నరేళ్లలో రూ.1800 కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లో జమచేసినట్టు చెప్పారు. ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ చేయగలిగినంత సంక్షేమాన్ని అందించామన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో నూతన సంవత్సర వేడుకలు కోలాహలంగా జరిగాయి. పార్టీ నేత తట్టుకూళ్ల అశోక్‌యాదవ్ నేతృత్వంలో ఏర్పాటైన వేడుకల్లో 30 కిలోల కేక్‌ను ఎమ్మెల్యే శివకుమార్ కట్‌చేసి నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, జెడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆలమూరి విజయలక్ష్మీకుమారి, అధ్యక్షులు మద్దాళి శేషాచలం, షేక్ దుబాయ్‌బాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, బూరెల దుర్గాప్రసాద్, మన్నవ శాంతిశ్రీ, ఎలిజబెత్ రాణి, శానంపూడి రఘురామిరెడ్డి, కుక్కల వాసు, కొమ్ము రాయల్, చింకా సురేష్, బండ్లమూడి భాస్కరరావు, కోలా శ్రీను, పెసర్లంక రమణ, కాళిదాసు వెంకటేశ్వరరావు, కొలకలూరి నాగేశ్వరరావు, పినపాటి అనిల్, అక్కిదాసు కిరణ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు మన్నవ ప్రభాకర్, కావేటి నిర్మల, రాళ్లబండి సుష్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత అయితానగర్‌లోని నివాసంలో ఎమ్మెల్యే శివకుమార్‌ను పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైకుంఠపురం దేవస్థానం అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీస్సులు, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరణ..

తెనాలిరూరల్: పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఇక్కడి ప్రకాశం రోడ్డులోని గెస్ట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జీవీఎస్ రామకృష్ణ, కోశాధికారి తిరువీధుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కౌతరపు శ్రీనివాసరావు, తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు అందె బాలచంద్రమౌళి, మాచర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

పలు కార్యాలయాల్లో నూతన సంవత్సర కేక్ కటింగ్‌లు

తెనాలిటౌన్: నూతన సంవత్సర వేడుకలను పలు కార్యాలయాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి, నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మాగాంధీ సేవాశాంతి ఆశ్రమంలో నూతన సంవత్సర వేడుకలలో కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు ఉషారాణి నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సాంబశివుడు, గుంటూరు ఇన్‌చార్జి జగన్‌మోహన్‌రెడ్డి, రాము, శివకుమార్, ఆశ్రమ నిర్వాహకులు రామలింగాచారి, కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ రాష్ట్ర వైస్‌చైర్మన్ శ్రీను, రమేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

- కొత్తపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేక్‌ను ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, ఈవోపీఆర్డీ జి.సుభాష్‌చంద్రబోస్, పంచాయతీ కార్యదర్శులు వినయ్‌బాబు, సయ్యద్ గౌస్, టి.శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- మారీసుపేటలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- ఏపీఎస్ఆర్టీసీ కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో అంగలకుదురులో నూతన సంవత్సర వేడుకలలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వీరవల్లి మురళి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మండవ రాజేష్, నాయకులు నాగభూషణం, బసవశంకర్, చందు, రాజేష్, ఇర్మియా, సూర్యనారాయణ, లక్ష్మణ్, గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం, గణేష్‌యూత్ సభ్యులు సల్మాన్, వెలగా రమణ, ఖాదర్, విష్ణు పాల్గొన్నారు.



మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ చెన్నకేశవులు

- గంగానమ్మపేటలోని ది తెనాలి తాలూకా పట్టణ భవన నిర్మాణ తాపీ వర్కర్స్‌యూనియన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో క్యాలెండర్‌ను ఆవిష్కంచారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు కేవై రాజు మాట్లాడుతూ జనవరి1 నుంచి ఏప్రిల్ 1 వరకు సభ్యత్వాలు చెల్లించాలని, వరుసగా మూడు సంవత్సరాలు సభ్యత్వం ఉన్న వారికి యూనియన్ ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, కోశాధికారి జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మైలా నాగరాజు, నక్కా వేణుగోపాల్, చుంచు వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వెనిగళ్ళ సుధాకర్, కేతావత్ భానునాయక్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



గంగానమ్మపేట తాపీ వర్కర్స్ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



మైకా మినిస్ట్రీస్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న

- ఐతానగర్‌లోని మైకా మినిస్ట్రీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో క్యాలెండర్‌ను మైకా మినిస్ట్రీస్ అధినేత పాముల రవికుమారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మినిస్ట్రీస్ నాయకులు అక్కిదాసు కిరణ్‌కుమార్, పి.రిచ్చర్డ్, జేస్టిన్, అనూష, సంఘ నాయకులు నాలాది ప్రభాకర్, పాముల ప్రసంగి, రామారావు, సల్మాన్, సునీల్, టీడీ రావు, రూజ్‌వెల్ట్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు వీల్ చైర్స్ బహూకరణ

గుంటూరు మెడికల్: ఏపీ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రికి రూ.25 వేల విలువ చేసే వీల్ చైర్స్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జూనియర్ వైద్యుల సేవలు అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. రూ.25 వేల విలువ చేసే వీల్ చైర్స్ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి డాక్టర్ అఖిల్, డాక్టర్ జి.హరినాథ్ పాల్గొన్నారు.

పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు



గుంటూరు ఎడ్యుకేషన్: జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్లో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా విద్యాసంవత్సరం పొడవునా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, ఆటల్లో ప్రోత్సహించడం ద్వారా నైపుణ్యాలను వెలికితీస్తున్నట్లు తెలిపారు. కో–కరిక్యులర్ యాక్టివిటీస్‌లో పాల్గొనడం ద్వారా జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ వై.రధినీచౌదరి మాట్లాడుతూ కొత్త ఏడాది సందర్భంగా మంచి ఆలోచనలు, మంచి భావాలతో ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో కె.వెంకట్రావు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు



తాడేపల్లిరూరల్ : తప్పిపోయి వచ్చిన ఓ బాలుడిని ప్రకాశం బ్యారేజ్ ప్రాంతంలో సోమవారం పోలీసులు గుర్తించారు. ఆ బాలుడు ఎవరో కనుక్కునేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. బాలుడు బధిరుడని గుర్తించి మంగళగిరి తుళ్ళూరు, తాడికొండ, పోలీస్‌స్టేషన్లకు బాలుడి వివరాలు పంపించారు. సచివాలయ వలంటీర్ల ద్వారా విచారణ చేసి వెంకటపాలెంకు చెందిన తొట్టిక సాంబశివరావు, లక్ష్మీదుర్గల కుమారుడైన తొత్తుక కార్తీక్‌గా గుర్తించారు. తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సాంబశివరావు, లక్ష్మీ దుర్గ బాబు బధిరుడని, మాట్లాడలేడని, వినపడదని వివరించారు. ఉదయం నుంచి కనిపించలేదని, చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్దామనుకున్న తరుణంలో ఇక్కడ ఉన్నాడని సమాచారం రావడంతో వచ్చామని చెప్పారు.

భరోసా ఇస్తున్న సామాజిక పింఛన్లు

- ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సీఎం జగన్
- లబ్ధిదారుల మోములో ఆనందం

తెనాలిఅర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని పూర్తి స్థాయిలో అమలు చేయనున్నారు. సామాజిక పింఛన్లను రూ.2వేలు నుంచి పెంచుకుంటూ రూ.3వేలు వరకు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేస్తున్నారు. ప్రతి ఏడాది రూ.250 చొప్పున పెంచుకుంటూ ప్రస్తుతం రూ.2,750 ఇస్తున్నారు. 2024 నూతన సంవత్సరంలో రూ.250 కలిపి రూ.3వేలు పింఛన్ కింద అందించనున్నారు. దీంతో లబ్ధిదారుల మోములో ఆనందం వెల్లువిరుస్తుంది. తెనాలి నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు మొత్తం సుమారు 30వేల మందికి వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, వీవర్స్‌కు వైఎస్సార్ సామాజిక పింఛన్ కానుకను పంపిణీ చేస్తున్నారు. దీని కోసం ప్రభుత్వం ప్రతి నెల సుమారు రూ.9 కోట్ల నిధులను వెచ్చిస్తోంది. జనవరి ఒకటి నుంచి రూ.250 ప్రభుత్వం పెంచి ఒక్కొక్కరికి రూ.3వేలు చొప్పున పింఛన్ కానుక అందించనుంది. దీనివల్ల ప్రభుత్వంపై అదనంగా సుమారు రూ.75 లక్షల భారం పడనుంది.

పింఛన్‌ల పంపిణీలో సంస్కరణలు..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడక ముందు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛన్ల కేంద్రాలకు వెళ్లి తీసుకోవాల్సి వచ్చేది. ఒక్కొక్కసారి సర్వర్ పనిచేయడం లేదని సకాలంలో పింఛన్ అందించేవారు కాదు. ఎవరైనా అనారోగ్యానికి గురయి ఆసుపత్రిలో ఉంటే ఆ నెల పింఛన్ అందేది కాదు. అలాంటి పరిస్థితులను పూర్తిగా సీఎం జగన్ ప్రభుత్వం మార్చివేసింది. వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛన్లను పంపిణీ చేస్తుంది. ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి ఐదో తేదీ లోపు నూరుశాతం పింఛన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించి అమలు చేస్తుంది. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నా వలంటీర్లు లబ్ధిదారుల వద్దకు వెళ్లి నగదును అందజేస్తున్నారు.



ఆసుపత్రిలో వృద్ధుడికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ మహేష్ (ఫైల్)

మాకు పెద్ద దిక్కుగా మారిన సీఎం జగన్



నాకు ప్రభుత్వం అందించే పింఛన్ కానుక ఎంతో ఆధారంగా మారింది. సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏడాది పింఛన్‌ను పెంచుతూ మాకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వలంటీర్లు ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయం మా ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారు. మాలాంటి వితంతువులకు సీఎం జగన్ పెద్ద దిక్కులా మారి ఆదుకుంటున్నారు. ఆయనకు మేము రుణపడి ఉంటాం.

– పోలిదాసు బంగారమ్మ, వితంతు పింఛన్ లబ్ధిదారు, తెనాలి